బీఆర్ఎస్ రైతు సంఘం నేతల ముందస్తు అరెస్ట్

శామీర్‌పేట, సెప్టెంబర్ 19: అక్రమ అరెస్టులో ఉద్యమాలను, పోరాటాలను ఆపలేరని శామీర్‌పేట సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ కానీ రైతులతో కలిసి ఛలో ప్రజాభవన్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో బీఆర్ఎస్ మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. దీంతో గురువారం బీఆర్ఎస్ రైతు సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు అరెస్టులు అప్రజాస్వామిక చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు నరేందర్ రెడ్డి, భూమిరెడ్డి, నర్సింలుగౌడ్, బీఆర్ఎస్ రైతు నేతలు సతీష్‌రెడ్డి, తాళ్ళ జగదీశ్‌గౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, సెప్టెంబర్ 19: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి విద్యాసంస్థలకు, సమాజానికి మంచిపేరు తీసుకురావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం కుషాయిగూడ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన 68వ ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జోనల్ లెవల్ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ అండర్ -14, అండర్-17 టోర్నమెంట్ కమ్ సెలెక్షన్స్ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, బీఆర్ఎస్ నాయకులు మహేశ్‌గౌడ్, స్కూల్ హెడ్‌మాస్టర్, ఎస్‌జీఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 19: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో చేతన రెసిడెన్షిల్ వెల్ఫేర్ సొసైటీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ కాలనీల్లో కొత్తగా డ్రైనేజీని నిర్మిస్తామన్నారు. కాలనీ పక్కలో ఉన్న స్థలాన్ని కబ్జా కాకుండా అల్వాల్ తహసీల్దార్ చర్యలు తీసుకుంటారని అన్నారు. డ్రైనేజీ సమస్యతో పాటు నీటి సరఫరాను మెరుగుపరచడానికి వాటర్ వర్క్స్ అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్ణరావు, చారి, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



12వవార్డులో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ ఎం.పావని

ఘట్‌కేసర్,సెప్టెంబర్19: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ 12వ వార్డులో మున్సిపాలిటీ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు చైరపర్సన్ ఎం.పావని గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ నిధులతో అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కొన్ని రోజులుగా 12వ వార్డులోని రోడ్డు శిథిలావస్థకు గురై స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక కౌన్సిలర్, వార్డు ప్రజలు మున్సిపాలిటీ దుష్టికి తీసుక రావడంతో రూ.10లక్షలు కేటాయించి నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు.అనంతరం 3వ వార్డులో కౌన్సిలర్ సంగీతా ప్రభాకర్‌రెడ్డితో కలిసి చైర్‌పర్సన్ రూ.15లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.కౌన్సిలర్లు,నాయకులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

తూంకుంట స్వచ్ఛతకు సహకరించాలి

తూంకుంట మున్సిపాలిటీలో చెత్త వేస్తున్న స్థలంలో ముగ్గులు వేయించిన అధికారులు, సిబ్బంది.

శామీర్‌పేట, సెప్టెంబర్ 19: తూంకుంటను స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపాలిటీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ రేణుక అన్నారు. స్వచ్ఛభారత్-స్వచ్ఛ సర్వేక్షన్-2024లో భాగంగా గురువారం తూంకుంట మున్సిపాలిటీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చెత్త వేస్తున్న స్థలంలో ముగ్గులు వేసి ఆ ప్రాంతాన్ని సుందరీకరించారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ ఇంటి పరిసరాలు,ప్రధాన కూడళ్లు, రోడ్డు పక్కన చెత్తా చెదారం వేయొద్దన్నారు. పారిశుధ్య కార్మికులకు, చెత్త సేకరించే వాహనానికి చెత్తను వేయాలనారు. అనంతరం 1వ వార్డులోని ఏసీఈ అలీప్ గార్డెన్ కాలనీలో మాస్ శానిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రేణుక రాజవెళ్లి, పర్యవరణ ఇంజనీయర్ కన్నేశ్వర్ రావు, జవాన్లు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

క్రమ శిక్షణతో కూడిన విద్యను అందించాలి



స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో సూచనలు ఇస్తున్న డీఈవో విజయకుమారి.

శామీర్‌పేట, సెప్టెంబర్ 19: ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యార్థులు అన్ని పోటీ పరీక్షలకు సిద్ధంగా ఉండేలా తీర్చిదిద్దాలని జిల్లా విద్యాధికారి విజయకుమారి సూచించారు. శామీర్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాల గురువారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం, పోటీల పరీక్షలకు ధీటుగా అన్ని కోణాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. నేషనల్ అచివ్‌మెంట్ సర్వే(ఎన్ఏఎస్) పరీక్ష విధానంపై సమీక్ష నిర్వహించి ఎఫ్ఎల్ఎన్ అమలుపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌పీ రమాదేవి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం వేణు, ఎంఎన్‌వో కమలాకర్‌రావు, ఆర్‌పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మేడ్చల్‌లో మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



రామంతాపూర్: ముస్లింలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మహ్మద్ ప్రవక్త బోధనలు అనుసరణీయం:ఎమ్మెల్యే

రామంతాపూర్,సెప్టెంబర్ 19: మహ్మద్ ప్రవక్త బోధనలు అనుసరణీయమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.మహ్మద్ జహంగీర్ ఆధ్వర్యంలో మిలాదున్నబి పండుగ సందర్భంగా మజీద్‌లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ముస్లింలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగేశ్వర్‌రావు,సూరంశంకర్,చాంద్ పాష,వరుణ్ , ముస్లింలు పాల్గొన్నారు.

మిలాద్ ఉన్ నబీ ర్యాలీ

మేడ్చల్: మిలాద్ ఉన్ నబీ సందర్భంగా గురువారం మేడ్చల్ పట్టణంలో ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పెద్ద మసీద్ నుంచి ప్రారంభమైన ర్యాలీ మార్కెట్, కింది బస్తీ మీదుగా వీకర్ సెక్షన్ కాలనీ వరకు కొనసాగింది. ర్యాలీలో మేడ్చల్ పట్టణానికి చెందిన ముస్లిం పెద్దలు సయ్యద్ ఇనాయత్ అలీ, రఫిక్, ఆబేద్, ఆరీఫ్, ఇమ్రాన్, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు రూ. 5 వేల పెన్షన్ ఇవ్వాలి

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 19: అసంఘటిత కార్మికులకు రూ. 5 వేల పెన్షన్ ఇవ్వాలని భారతీయ మజ్దూర్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర ప్రచారి రాము డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి ధనుంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, డీఏ,ఈపీఎస్ పెన్షన్‌కు జోడించాలని అన్నారు. ఈసీఎస్ 95 పెన్షన్ దారులకు ఆయుష్మాన్ భారత్ పథకంలో వైద్యసేవలను అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ నాయకులు దశరథ, వేణు, బాలేష్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న బీఎంఎస్ నాయకులు

ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలి

వాటర్ వర్క్స్ జీఎం అశోక్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

జోనల్ కమిషనర్ చౌహాన్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ జితేంద్రనాథ్

మల్కాజిగిరి, సెప్టెంబర్ 19: ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని అల్వాల్, మచ్చ బొల్లారం కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, జితేంద్రనాథ్ సూచించారు. గురువారం అల్వాల్ డివిజన్‌లో డ్రైనేజీ, తాగునీటిసౌకర్యం కల్పించాలని వాటర్ వర్క్స్ జీఎం అశోక్‌కు కార్పొరేటర్ వినతిపత్రం అందజేశారు. మచ్చ బొల్లారం డివిజన్‌లో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని జోనల్ కమిషనర్‌కు కార్పొరేటర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన డ్రైనేజీని తొలగించి బాక్స్ డ్రైన్‌లను ఏర్పాటు చేయాలని, కొత్తగా నీటి సరఫరా కోసం పైపులైన్‌లు వేసి సరిపడా నీటిని సరఫరా చేయాలని అన్నారు.

ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు సహకరించాలి

మేడ్చల్: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో వసంత లక్ష్మి

శామీర్‌పేట: అఖిల పక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో మమతాభాయి.

శామీర్‌పేట, సెప్టెంబర్ 19: ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అఖిల పక్షనేతలు సహకారం అందించాలని ఎంపీడీవో మమతాభాయి కోరారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శామీర్‌పేట ఎంపీడీవో కార్యాలయంలో గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వాదేశాల మేరకు రూపొందించిన వార్డుల వారీగా ఓటరు జాబితాను ప్రచురణ, అభ్యంతరాలపై సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా పంచాయతీ కార్యాలయాల్లో, ఎంపీడీవో కార్యాలయంలో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వినూత్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సరసం మోహన్‌రెడ్డి, సీపీఐఎం ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ ఏబ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, సీపీఐ అధ్యక్షుడు డీజీ నరేంద్రప్రసాద్, బీజేపీ శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ : గ్రామ పంచాయతీ ఓటరు జాబితాను గురువారం ఎంపీడీవో వసంత లక్ష్మి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె అఖిల పక్షం నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ వార్డుల వారీగా రూపొందించిన ఓటర్ల జాబితాను సరి చూసుకొని, అభ్యంతరాలు ఉంటే వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ స్థానికంగా లేని వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించాలన్నారు. కొత్తగా అర్హత సాధించిన వారి ఓట్లను జాబితాలో చేర్చాలని కోరారు. వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సవరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సునీత, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అంతర్గత మురికి కాల్వ నిర్మాణ పనులు షురూ..

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 19: ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు రూ.15 లక్షల చేపట్టిన అంతర్గత మురికి కాల్వ నిర్మాణ పనులను చైర్‌పర్సన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నాగమణి, కౌన్సిలర్లు కొత్త సురేఖ, నానునాయక్, కొత్త హేమలత, కో-ఆప్షన్ సభ్యులు రజినీ, మాజీ ఎంపీటీసీ నర్సింహాగౌడ్,నాయకులు రాజు ముదిరాజ్, భాస్కర్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీరాములు, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా దమ్మాయిగూడ మున్సిపాలిటీ బండ్లగూడ లీడ్ ఇండియా భారతరత్న స్కూల్‌లో స్వచ్ఛత హీ సేవా-2024 కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు చైర్‌పర్సన్,కమిషనర్ నాగమణి అవగాహన కల్పించారు. అనంతరం పరిసరాలను శుభ్రం చేసి విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మేనేజర్ వెంకటేషం, కౌన్సిలర్లు వెంకటేష్, శ్రీహరిగౌడ్, అధికారులు ప్రభు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం 9 గంటలకు వీధి కుక్కలు, పెంపుడు కుక్కలకు రెబీస్ టీకాలు వేయించాలని కమిషనర్ నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు.

దమ్మాయిగూడ మున్సిపాలిటీ బండ్లగూడ 5వ వార్డు అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ ప్రణీత, కౌన్సిలర్ సురేఖ

పెరటి కోళ్ల పెంపకంతో మహిళలకు ఉపాధి

కీసర, సెప్టెంబర్ 19: డ్వాక్రా మహిళలకు ఉపాధి అవకాశాల కోసం పెరటి కోళ్ల పెంపకం చాలా ఉపయోగపడుతుందని ఏపీఎం సంతోష్‌కుమార్ అన్నారు. మండలంలోని 14 స్వయం సహాయ గ్రూపు మహిళలకు సోనాలి రకానికి చెందిన కోడి పిల్లలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు.

మహిళా గ్రూపులకు పెరటి కోళ్లను పంపిణీ చేస్తున్న ఏపీఎం సంతోష్‌కుమార్

విద్యార్థులకు ట్యాలీ కోర్సుపై అవగాహన



కార్యక్రమంలో మాట్లాడుతున్న అధ్యాపకులు

ఉప్పల్, సెప్టెంబర్ 19: కామర్స్ విద్యార్థులకు ట్యాలీ కోర్సుతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఉప్పల్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్‌కుమార్ అన్నారు. ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ట్యాలీ కోర్సుపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ డా.వి.రాజేంద్రప్రసాద్, కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ స్వామి వివేకానందలు హాజరై విద్యార్థులకు పలు అంశాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కామర్స్ విభాగాధిపతి డా.చిందం సత్యనారాయణ, అధ్యాపకులు డా.ఎల్.చంద్రకళ, కళాశాల కో ఆర్డినేటర్ డా.ఎన్.రాజశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

తపాలా బీమాను సద్వినియోగం చేసుకోవాలి



కీసరలో తపాలా బీమా చేయిస్తున్న నల్లా వెంకట్‌రెడ్డి

కీసర, సెప్టెంబర్ 19: తపాలా బీమాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు నల్లా వెంకట్‌రెడ్డి సూచించారు. కీసరలోని తపాలా కార్యాలయంలో స్థానికులకు తపాలా బీమాను చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీమాలో ఆరోగ్య, ప్రమాద బీమాలను పొందడానికి అవకాశం ఉందన్నారు. ఒకే పాలసీ ద్వారా రెండు బీమాలను చేయించుకోనే అవకాశామన్నారు. 18 నుంచి 65 సంవత్సరాల వయస్సు గలవారందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

మల్కాజిగిరి, సెప్టెంబర్ 19: అక్రమంగా నిర్మించిన కమర్షియల్ భవనాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చి వేశారు. గురువారం మల్కాజిగిరి సర్కిల్ గౌతంనగర్‌లో అక్రమంగా నిర్మించిన భవనాలను టౌన్ ప్లానింగ్ సిబ్బంది కూల్చి వేశారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారి తుల్జాసింగ్ మాట్లాడుతూ ఇండ్లు, భవనాలు, కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలకు చట్టప్రకారం అనుమతులు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలను, కమర్షియల్ భవనాలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.

మోటార్ డ్రైవర్స్ సమస్యలను పరిష్కరించాలి

ఈసీఐఎల్ ఆటోస్టాండ్ వద్ద మహాసభ కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఏఐటీయూసీ కాప్రాసమితి ప్రతినిధులు

కాప్రా, సెప్టెంబర్ 19: ఈనెల 22,23 తేదీల్లో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ 3వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) కాప్రా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలోని ఆటో స్టాండ్ వద్ద డ్రైవర్లకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జి.దామోదర్‌రెడ్డి, ఏఐటీయుసీ మేడ్చల్ జిల్లా పూర్వ అధ్యక్షులు ఎస్.శంకర్‌రావు మాట్లాడుతూ మోటార్ డ్రైవర్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలని సంవత్సరానికి రూ.12వేలు వెంటనే ఇవ్వాలని, రవాణా రంగ కార్మికుల సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని గ్రేటర్ హైదరాబాద్‌లో 20వేల కొత్త ఆటో పర్మిట్‌లు ఇవ్వాలని, ఓలా, ఊబర్,రాపిడే ద్వారా అక్రమంగా నడుస్తున్న టూవీలర్ వెహికిల్ నిషేధించాలని డిమాండ్ చేశారు. ఈనెల 22, 23 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎన్.నర్సింహ, నర్సింహారావు, కుమార్,సుధాకర్, మురహరి తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకురాలు స్రవంతికి డాక్టరేట్

స్రవంతి

శామీర్‌పేట, సెప్టెంబర్ 19: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట(శామీర్‌పేట) తెలుగు అధ్యాపకురాలికి డాక్టరేట్ రావడం అభినందనీయకమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్ అన్నారు. తెలంగాణ దాస సాహిత్యం అనే అంశంపై పరిశోధన చేసినందుకు కళాశాల అధ్యాపకురాలు వి.స్రవంతికి ఉస్మానియా విశ్వ విద్యాలయం గురువారం గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది. ఉస్మానియా తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర్ శర్మ గారి పర్యవేక్షణలో ఉండేటి స్రవంతి రాష్ట్రంలో భక్తి సంప్రదాయంలో రచనలు చేసిన కీర్తనాకారులైన రామదాసు, రాకమచర్ల వెంకట దాసు, వేపూరి హనుమద్దాసు, ఈగ బుచ్చిదాసు, మన్నెంకొండ హనుమద్దాసు, దున్న ఇద్దాసు మొదలగు వందకు పైగా దాస కవుల యొక్క సాహిత్యంపైన పరిశోధన చేయడంతో డాక్టరేట్ ప్రకటించడం జరిగిందన్నారు. కళాశాల తెలుగు అధ్యపకురాలుకు డాక్టరేట్ రావడంపై ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య

పీర్జాదిగూడ, సెప్టంబర్19:ఓ వివాహిత ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... సికింద్రాబాద్ బోయిగూడకు చెందిన చింతల అరుణ (29) పెద్దపల్లికి చెందిన రాకేశ్ ప్రేమించుకుని పెద్దలను ఒప్పించి మార్చిలో వివాహం చేసుకున్నారు. రాకేశ్ నగరంలో ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ బోడుప్పల్ ఆర్ఎన్ఎస్ కాలనీలో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. బుధవారం రాత్రి తన భర్త ఇంట్లోలేని సమయంలో కిటికి గ్రిల్స్‌కు తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇంటికి వచ్చిన రాకేశ్ తలుపు గడియపెట్టి ఉండగా పగలగొట్టి చూడగా ఉరివేసుకుని ఉంది. వెంటనే ఓ ప్రైవేటు దవాఖానకు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. వరకట్నం కోసం తన అల్లుడు, ఆడపడుచు,అత్తమామలు వేధించడం వల్లే తన కూతరు ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తల్లి లలిత మేడిపల్లి పోలీసుకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ముస్లిం వెంచర్‌లో సీసీ రోడ్డు పనులు షురూ

కీసర, సెప్టెంబర్ 19: కీసరలోని ముస్లిం వెంచర్‌లో ఆర్‌అండ్‌బీ నిధులు రూ.4.50లక్షలతో సీసీ రోడ్డు పనులు గురువారం ప్రారంభమయ్యాయి. కాలనీల్లో ఇంకా రోడ్లలో కూడా వేసి సీసీ వేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

డిగ్రీ రెగ్యులర్, వన్‌టైం పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 19: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సుల రెగ్యులర్, వన్‌టైం చాన్స్ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీబీఏ, బీకామ్, బీఎస్సీ తదితర కోర్సుల అన్ని సెమిస్టర్ల రెగ్యులర్, బ్యాక్‌లాగ్, వన్‌టైం చాన్స్ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు.

ఎంబీఏ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్యా కేంద్రమైన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్‌సీడీఈ) ద్వారా అందించే ఎంబీఏ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ అన్ని సెమిస్టర్ల మెయిన్, బ్యాక్‌లాగ్, ఎంబీఏ (ఇయర్ వైస్ స్కీమ్) మొదటి, రెండు, మూడో సంవత్సరం బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 4వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.



శ్రీ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను బుల్లెట్ రమేశ్,విశాలి దంపతులు రూ.2.20లక్షలకు కైవసం చేసుకున్నారు.